RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 314

శుక్రవారం
నవంబర్ 21, 2025

పేజీలు : 6
వెల : రూ.3-00



నా కొడుకును తిరిగి ఇవ్వగలరా?

3లో..

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

## – కేంద్రానికి వివరించిన సీఎం రేవంత్



**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా లేని వినూత్న పథకమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరు త్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ మర్యాదపూర్వకంగా కలుసుకుని రాష్ట్రంలో అమలవుతున్న సన్నబియ్యం విధానం గురించి వివరించారు. మొదటి పేరాలో ప్రజలు తినే నాణ్యమైన బియ్యమే పంపిణీ చేయడం సంక్షేమ పథకాల అసలు ఉద్దేశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో సన్నబియ్యం సరఫరా ప్రజల ఆహార భద్రత, ఆరోగ్య భద్రత కు ఎంతగానో తోడ్పడుతోందని ఆయన చెప్పారు. రెండో పేరా లో దేశవ్యాప్తంగా కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ప్రతిపాదనను కేంద్రం పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే తెలంగాణ నమూనాను సమగ్రంగా అధ్యయనం చేసి, ప్రజలకు ప్రయోజనం కలిగించే విధంగా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

మూడో పేరాలో ఈ సూచనపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందిస్తూ, పూర్తి స్థాయి అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా సన్నబి య్యం పంపిణీపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆహార భద్రతను మెరుగుపరచే దిశగా తెలంగాణ యొక్క ఈ నమూనా ఉపయో గకరంగా ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాల ప్రభావాన్ని కేంద్రం గుర్తించి, దేశానికి ఆదర్శంగా మలచే అవకాశాన్ని ఈ సమావేశం చూపించింది.



# ఇందిరమ్మ చీరల పంపిణీకి అంతా సిద్ధం

## – రాష్ట్రవ్యాప్తంగా పండుగలా కార్యక్రమం: మంత్రి సీతక్క

**వేద న్యూస్, హైదరాబాద్ :**

రాష్ట్రవ్యాప్తంగా మహిళల గౌరవం, శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని మంత్రి దనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. సెర్ప్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీతక్క పంపిణీ ప్రక్రియను అత్యంత క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మొదటి పేరాలో 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు చీర అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇంకా స్వయంసహాయక బృందాల్లో లేని మహిళలకు అవగాహన కల్పించి వెంటనే సభ్యత్వం ఇచ్చి, అక్కడికక్కడే చీరలను అందించాలన్నారు. కొత్త లబ్ధిదారులను గుర్తించేందుకు పౌర సరఫరాల శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు. రెండో పేరాలో పంపిణీ వివరాలన్నీ ప్రత్యేకంగా రూపొందించిన సెర్ప్ ప్రొఫైల్ యాప్ ద్వారా నమోదు చేయడం తప్పనిసరిగా పేర్కొన్నారు. ఆధార్ వివరాలు, ఫోటో సేకరణ వంటి ప్రక్రియను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దశలో పారదర్శకత, వేగం కీలకమని ఆమె హితవు పలికారు.

మిగతా 3వ పేజీలో..

# డ్రగ్స్‌కి నో చెప్పండి



**వేద న్యూస్, హైదరాబాద్ :**

జాగృతి జనంబాట కార్యక్రమం లో భాగంగా రంగారెడ్డి జిల్లాలో పర్యటించేందుకు బయలుదేరిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముందుగా కూకట్‌పల్లిలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. గాంధీజీ చూపించిన అహింసా మార్గం, స్వచ్ఛత, సమాజ సేవ వంటి విలువలు నేటి తరానికి మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల్లో సామాజిక బాధ్యత పెరగడానికి గాంధీ తత్వం ప్రతి ఇంటికీ చేరాలని ఆమె అభిప్రాయపడ్డారు. అనంతరం 'సే నో టు డ్రగ్స్' ప్రచారంలో భాగంగా విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలో కవిత పాల్గొన్నారు. యువత దేశం భవిష్యత్తని, వారు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా సమాజం కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. డ్రగ్స్ వ్యసనం వ్యక్తుల ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలకు, సమాజానికి కూడా ప్రమాదకరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని "డ్రగ్స్‌కు నో చెప్పండి" అంటూ నినాదాలు చేశారు.

ర్యాలి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కవిత ముచ్చటించి, వ్యసనాలపై అవగాహన పెంచే కార్యక్రమాలను పాఠశాలలు తరచూ నిర్వహించాలని సూచించారు. డ్రగ్ మాఫియాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. జాగృతి జనంబాట పర్యటన ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకోవడం, యువతలో అవగాహన పెంచడం, సమాజంలో సానుకూల మార్పులకు వేదిక కల్పించడం ప్రధాన లక్ష్యమని కవిత తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఆమె పర్యటన సందర్భంగా పలు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు జరగనున్నాయి.

# అవినీతికి అడ్డుకట్ట..
# టీటీడీలో కొత్త బదిలీల విధానం

**వేద న్యూస్ డెస్క్:**

టీటీడీ అవినీతి ఆరోపణలకు కేంద్రంగా మారిన మార్కెటింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు ధర్మకర్తల మండలి నడుం బిగించింది. ఏటా

మిగతా 3వ పేజీలో..




# రైతు శక్తితోనే దేశ బలం

## - నాబార్డ్ ఎర్త్ సమ్మిట్‌లో భట్టి విక్రమార్క - టెక్నాలజీ ఆధారిత వ్యవసాయ మార్పుకు ప్రాధాన్యం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో జరిగిన నాబార్డ్ ఎర్త్ సమ్మిట్ 2025లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. రైతులు, మట్టి, గ్రామీణ సమాజం భారత బలానికి మూలాధారమని ఈ సందర్భంలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సంస్కరణలను అమలు చేయడంలో బలమైన సంస్థల పాత్ర కీలకమని, ఆ ప్రయాణంలో నాబార్డ్ అత్యంత ప్రభావవంతమైన భాగస్వామిగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులకు శక్తినిచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను భట్టి విక్రమార్క వివరించారు. రుణమాఫీ, పారదర్శక ధాన్యం కొనుగోలు విధానం, డిజిటల్ క్రాప్ మానిటరింగ్ సిస్టమ్, గ్రామీణ కనెక్టివిటీ, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలు ఇవి అన్నీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికే చేపడుతున్న ప్రయత్నాలని ఆయన చెప్పారు. నాబార్డ్‌తో నిజమైన సహకారం కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. టెక్నాలజీ ఆధారిత, ఆధునిక, మన్నికైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిర్మాణమే తెలంగాణ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దిశలో నాబార్డ్‌తో కలిసి పనిచేసి రైతులకు మరింత మద్దతు అందించనున్నట్టు హామీ ఇచ్చారు.




భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని మార్చడంలో నాబార్డ్ ఎర్త్ సమ్మిట్ వంటి వేదికలు కీలక మార్గనిర్దేశకాలు అవుతాయని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. ఈ సమ్మిట్‌లో రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి దిశగా పలు ముఖ్య చర్చలు జరిగినట్లు అధికారులు తెలిపారు.



# గన్‌మ్యాన్ లేకుండా ప్రజల వద్దకు ఎమ్మెల్యే నాయిని

## – బీఆర్ఎస్ నాయకులు నాపై సవాల్ విసరడం హాస్యాస్పదం : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వేద న్యూస్, హనుమకొండ బ్యూరో :**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ హనుమకొండ అభివృద్ధిలో వెనుక ఉందని ఎమ్మెల్యే పై ప్రజలందరూ అసంతృప్తిగా ఉన్నారని గన్ మెన్లు లేకుండా దమ్ముంటే బస్టాండు వెళ్లగలవా అని సవాల్ విసిరిన నేతలకు చెంపపెట్టు సమాధానం ఇచ్చిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. తాను ఏప్పుడు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల పక్ష నిలబడ్డానే కానీ హంగు ఆర్భాటాలకు ముందు వరుసలోలేనని వెల్లడించారు.

గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు కూడా యూనివర్సిటీ విషయాలపై సవాల్ విసిరినప్పుడు కనీసం ముందుకు రాని నాయకులు ఇప్పుడు గన్మెన్లు లేకుండా తిరగాలని నాపై సవాల్ వేయడమంటే హాస్యస్పదమని అన్నారు. రాజకీయాల్లో దిగజారుడు పనులు చేస్తూ రాజకీయాలను భ్రష్టు ప్రశ్నించిన రాజయ్య కూడా నా యొక్క పనితనాన్ని విమర్శిస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా కనబడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం కట్టించినప్పటికీ లబ్ధిదారుల దగ్గర డబ్బులు తీసుకుని కాలయాపన చేసి లంచగొండులుగా మరింది మీరు. ప్రజా క్షేత్రంలో మీరు పరిపాలించిన కాలం మొత్తం ప్రజలకు ఏమి చేయలేదని ప్రజలు పక్కన పెడితే ఇంకా బుద్ధి లేనట్టుగా మాటలతో పబ్బం గడుపుతూ కేవలం మాటల వరకే మీ యొక్క మీనమేషాలు చూపించడం ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో విద్యావంతులుగా ఉండి ఎందరో పిల్లలకు ఆదర్శవంతంగా ఉండి ఇప్పుడు దొరగారి దొడ్డిలో బానిసవ్వడం ఆ దొర మెప్పుకోసం ఊకదంపుడు ఉపన్యాసాలు అర్థం లేని మాటలు మాట్లాడడం సరికాదన్నారు. మంచి వ్యక్తి తప్పుడు పార్టీలో ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని ఏద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సవాలు స్వీకరించి స్థానికంగా ఉన్న చిరు వ్యాపారులను ఆత్మీయంగా పలకరిస్తూ అభివృద్ధి విషయాలపై వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు.



వేద న్యూస్
శుక్రవారం, నవంబర్ 21, 2025

## ఫార్మసీ విభాగంలో

# వేణుకు డాక్టరేట్

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**



కాకతీయ యూనివర్సిటీ ఫార్మాస్యుటికల్ సైన్సెస్ విభాగం నుండి హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన పరిశోదకుడు అమ్మ వేణు కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. స్టడీస్ ఆన్ నెఫ్రోప్రొటెక్టివ్ అండ్ యాంటీ ఆక్సిడెంట్ ఆక్టివిటీ అఫ్ ఇండియన్ మెడిసినల్ ప్లాంట్స్ అనే అంశంపై ప్రొఫెసర్ వై. నర్సింహా రెడ్డి పర్యవేక్షణలో సమర్పించిన పరిశోదనాత్మక సిద్ధాంత గ్రంధానికి అమ్మ వేణు కు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్ తెలిపారు. అమ్మ వేణు ప్రస్తుతం నగరం లో గల శ్రీ శివాని కాలేజ్ అఫ్ ఫార్మసీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అమ్మ వేణు డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్బంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# రోగులకు అరకొర సేవలు..!

**వేద న్యూస్, రుద్రూర్ :**



రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని, చికిత్సలు చేయడంలో వైద్యులు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని పేద ప్రజలకు అరకొరగా వైద్యం అందిస్తున్నారని ఆసుపత్రికి వచ్చే రోగులు వాపోతున్నారు. గురువారం పలువురు రోగులు ప్రథమ చికిత్స కొరకు ఆసుపత్రికి వెలితే ఇక్కడ ప్రథమ చికిత్స చేసే వారు లేరని, మేము ఇంటికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకుంటామని, మందులు ఇవ్వాలని అడుగగా, మందులు ఇవ్వమని రోగుల పట్ల వైద్యులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంపౌండర్ ను నియమించాలని రోగులు కోరుతున్నారు.

# ఆరోగ్య ప్రదాయిని 'సంజీవని'

- హాస్పిటల్‌లో నిపుణులైన వైద్యుల సేవలు
- ప్రజల ఆదరణ చూరగొన్న ప్రైవేటు ఆస్పత్రి
- ఫుల్ టైం స్పెషలిస్టులు అందుబాటులో ఉన్న దవాఖాన
- తృతీయ వార్షికోత్సవం పూర్తి చేసుకుని నాలుగో వసంతంలోకి..



**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంత ప్రజలకు సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆరోగ్య వరప్రదాయినిగా మారిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అన్ని రకాల మల్టీ స్పెషాలిటీ నిపుణులైన వైద్యులు ఫుల్ టైం 24/7 అందుబాటులో ఉన్న ఏకైక ప్రైవేటు ఆస్పత్రి 'సంజీవని' అని చెబుతున్నారు. తక్కువ ఖర్చులో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా డిసెంబర్ 1, 2022లో ప్రారంభమైన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆ దిశగా ముందుకెళ్తున్నట్టు ఆస్పత్రి యాజమాన్యం వారు వెల్లడించారు. ఆస్పత్రి తృతీయ వార్షికోత్సవం పూర్తి చేసుకుని నాలుగో వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవలో ఆస్పత్రి మరింత ముందుకెళ్లాలని, సేవాభావాన్ని ఆచరణలో చూపిస్తున్న సదరు ఆస్పత్రి వైద్యులు ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఫ్రీగానే మందులు ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా మహిళలకు సంబంధించిన అనారోగ్య సమస్యలపై ఫ్రీ హెల్త్ క్యాంప్‌ను ఆస్పత్రి వారు నిర్వహించారు. ఈ మూడేండ్ల సేవా ప్రయాణంలో ఆస్పత్రి వైద్యులు 10 వేల మందికి పై చిలుకు పేషెంట్స్‌కు చక్కటి ట్రీట్‌మెంట్ అందించారు.

**మంచి మనసున్న వైద్యుడు ముషం సురేశ్**

ఎముకలు, కీళ్ల నరములు, కండరాల ప్రత్యేక వైద్య నిపుణులు, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ ముషం సురేశ్..పేషెంట్స్‌కు చక్కటి వైద్యాన్ని అందిస్తున్నారు. తొలుత అసలు రోగుల సమస్య ఏంటనేది పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే డాక్టర్ వారికి వైద్యాన్ని అందిస్తారు. ట్రీట్‌మెంట్‌కు సంబంధించిన విషయాలతో పాటు వారిలో మనోధైర్యం కూడా నింపుతూ..మనసున్న వైద్యుడిగా పేరుగాంచారు. శాస్త్రీయంగా తగు పరీక్షల నిర్వహించిన అనంతరమే పేషెంట్ ఇష్యూను డయాగ్నోజ్ చేసి ట్రీట్‌మెంట్ చేస్తారు. ఎముకల వ్యాధులు, కీళ్లవాతం, నొప్పులు, నరములు, వెన్నెముక సమస్యలు, ఎముకల అరుగుదల సమస్యలతో పాటు ఆర్థోస్కోపి, ఆర్తో ప్లాస్టీ వంటి వాటికి వైద్యంతో పాటు షోల్డర్ సర్జరీ కూడా చేస్తారు.

**తల్లీబిడ్డ క్షేమమే లక్ష్యంగా ప్రణీత సేవలు**

తల్లి పిల్లల క్షేమమే లక్ష్యంగా ఎంబీబీఎస్ ఎంఎస్ ఓబీజీ, కన్సల్టెంట్ అబ్‌స్ట్రెటిషియన్, గైనకాలజిస్ట్, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ముషం ప్రణీత సంజీవని ఆస్పత్రిలో చక్కటి వైద్య సేవలందిస్తున్నారు. గర్భం అందిన నాటి నుంచి ఆడవారికి రెగ్యులర్‌గా చెకప్‌తో పాటు తల్లీ బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉండేలా సలహాలు, సూచనలు అందిస్తూ.. డెలివరీ ఇబ్బంది లేకుండా తగు సూచనలు డాక్టర్ ప్రణీత ఇస్తారు. గర్భిణుల విషయంలో కుటుంబ సభ్యుల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలపడంతో పాటు గర్భిణులు నేరుగా డాక్టర్‌ను కాంటాక్ట్ అయ్యేలా అందుబాటులో ఉంటారు. ఆస్పత్రిలో 24/7 అందుబాటులో ఉంటూ..సంతాన లేమి, గర్భదారణ సలహాలు, పీసీవోడీ ,మోనోపాజ్ సమస్యలు, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్‌గా సంతానం లేని దంపతులకు కౌన్సెలింగ్ వంటి అన్ని విషయాల్లో డాక్టర్ ప్రణీత గైడ్ చేస్తారు.

**సేవాసారథి ఊడుగుల సురేశ్**

ఎంబీబీఎస్, ఎండీ జనరల్ ఫిజీషియన్, డీఏ కన్సల్టెంట్ ఫిజీషియన్, ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, పెయిన్ స్పెషలిస్ట్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఊడుగుల సురేశ్.. అత్యున్నత ప్రతిభ గల వైద్యుడిగా పేరుగాంచారు. క్రిటికల్ కండిషన్‌లో ఉన్న పేషెంట్స్‌కు సైతం వైద్యం అందించి వారి ప్రాణాలు నిలిపారు. వృత్తిలో నైపుణ్యాన్ని, ఎన్నో గోల్డ్ మెడల్స్‌ను సైతం సంపాదించిన..సురేశ్‌కు గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఆశయం, ఆలోచనకు బీజం చిన్న నాటనే ఆయన మనసులో పడింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం జమ్మికుంట, హుజూరాబాద్ ప్రాంత ప్రజానీకానికి చక్కటి వైద్య సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్నారు.

**సేవే ధ్యేయంగా డాక్టర్ అనిత ముందుకు..**

ఎన్నో రకాల ఆపరేషన్లు చేసి రోగులకు పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్ ఊడుగుల అనిత. ఎంబీబీఎస్‌లో గోల్డ్ మెడల్ అందుకున్న డాక్టర్ అనిత..ఎంఎస్ జనరల్ సర్జన్‌గానూ పట్టా పొందారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆ సమయంలో ప్యాతాలజీ విభాగంలో గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం అదే వర్సిటీలో ఎంఎస్ జనరల్ సర్జన్‌గా పట్టా పొందారు. ఆ తర్వాత ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వరల్డ్ ల్యాపరోస్కోపీ సెంటర్‌లో శిక్షణ పొందారు. అది మొదలు ఎన్నో రకాల ఆపరేషన్లు చేశారు. ఈ క్రమంలోనే ప్రజల్లో బెస్ట్ డాక్టర్‌గా గుర్తింపు పొందారు. ఎంతో మంది రోగులకి పునర్జన్మ ప్రసాదించారు. మానవత్వానికి, సేవకు మారుపేరు అయిన పవిత్ర వైద్య వృత్తిలో ఉత్తమ వైద్య సేవలందిస్తూ ముందుకు సాగుతున్నారు.

**బెస్ట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కిశోర్ కుమార్**

డాక్టర్ కిశోర్ కుమార్ కామిశెట్టి ఎంబీబీఎస్ ఎండీ పల్మనాలజీ, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్, స్లీప్ మెడిసిన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ..24/7 సంజీవని ఆస్పత్రిలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. చెస్ట్ విభాగానికి సంబంధించి జ్వరం, దగ్గు, దమ్ము(మొస), క్షయ, ఆస్తమా(ఉబ్బసంట), పిల్లకూతలు, తుమ్ములు, ముక్కు కారడం, చాతినొప్పి, న్యూమోనియా, ఓఎస్ఏ, సీవోపీడీ, అర్జీ, ఊపరితిత్తులలో నీరు, నంజు, పక్కటెముకలు, విరుగు, శ్వాసకోస సంబంధిత వ్యాధులన్నిటికి సంబంధించి ట్రీట్‌మెంట్ ఇస్తారు. ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఫుల్ టైం పల్మనాలజిస్ట్‌గా నిత్యం ఆస్పత్రిలో అందుబాటులో ఉండే డాక్టర్ కిశోర్ కుమార్‌ను సంప్రదించి చక్కటి వైద్య సేవలు పొందొచ్చని ఈ సందర్భంగా పలువురు పేషెంట్స్ పేర్కొన్నారు.

# ఘనంగా 77వ ఎన్ సిసి డే ముందస్తు సంబరాలు



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వై. యశస్విని ఎన్ సిసి కేర్ టేకర్ ఆధ్వర్యంలో 77వ ఎన్. సి.సి. డే ఉత్సవాలను ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సిసి 8(టీ) గర్ల్స్ బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ రవీంద్ర కుమార్ రవి గారు పాల్గొని, మాట్లాడుతూ ఎన్ సిసి డే ని ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ సిసి లో చేరిన విద్యార్థినులు ఎంతో క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతారని, ఈ ఎన్ సిసిలో చేరి సర్టిఫికెట్స్ పొందడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మంచి ఉద్యోగ అవకాశాలు అవకాశాలు ఉంటాయని, దీని ద్వారా ఆర్మీలో చేరి దేశ భద్రతలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. బిక్షాలు గారు పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్ సిసి యూనిట్ మన కళాశాలలో పునః ప్రారంభించడం సంతోషంగా ఉందని ,మారుమూల ప్రాంతాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులు, ఆత్మరక్షణ, దేశభక్తి ,క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం తదితర అంశాలు ఈ ఎన్ సిసి ద్వారా విద్యార్థినులకు అలవరచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్, కళాశాల సూపరింటెండెంట్ వీరు నాయక్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ సిసి విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం ఎన్సిసి క్యాడేట్స్ చేసినటువంటి విన్యాసాలు చాలా ఆకట్టుకున్నాయి, ఎన్ సిసి గీతాన్ని ఆలపించారు.

# ఆత్మ కమిటీ డైరెక్టర్ గా కిర్మరే తరుణ్

- కాంగ్రెస్ యువ నేత కు శుభాకాంక్షల వెల్లువ





**వేద న్యూస్, ఆసిఫాబాద్:**

అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఏ టీ ఎం ఏ ) కమిటీ డైరెక్టర్ గా కిర్మరే తరుణ్ నియమితులయ్యారు. జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. సిర్పూర్ (టి) మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న తరుణ్ ఆత్మ కమిటీ డైరెక్టర్గా నియమితులు కావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ బలోపేతంతో పాటు రైతు సమస్యల పరిష్కారంలో కృషి చేస్తానని తెలిపారు. సమాజ సేవ కోసం పని చేసే యువకుడు తరుణ్ కు చిన్న వయసులోనే ప్రజలకు, రైతులకు సేవ చేసే అవకాశం లభించిందనీ పలువురు నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు. తరుణ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. తరుణ్ కు పదవి రావడం పట్ల హు డ్కిలి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# సాంబయ్య చేసిన ఉద్యమం మరువలేనిది

**వేద న్యూస్, శాయంపేట:**

సామాజిక ఉద్యమంలో సాంబయ్య మాదిగ అత్యంత క్రియాశీలక పాత్ర అని ముక్కెర ముఖేష్ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అన్నారు. అనంతరం గురువారం శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ కంటి సాంబయ్య మాదిగ కు మండలం నాయకులు పులమాలేసి నివాళులు అర్పించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం సుదీర్ఘంగా దండోరా ఉద్యమంలో తన వంతు బాధ్యతగా ఉద్యమ కార్యములు చేయడంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకపోవడంలో ప్రముఖ క్రియాశీలక పాత్ర పోషించాడని ముక్కర మహేష్ మాదిగ అన్నారు. సాంబయ్య కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఉద్యమం అండగా ఉంటుందని విద్య వైద్య విషయంలో అండగా ఉంటాము అని ముక్కెర ముఖేష్ మాదిగ అన్నారు . వీరివెంట నాయకులు తుడుం వెంకటేష్ మాదిగ,మామిడి భాస్కర్ మాదిగ, బొమ్మ కంటి రవీందర్ మాదిగ , బొమ్మగంటి



పోశాలు మాదిగ,బొమ్మ కంటి సాంబయ్య మాదిగ , మాజీ సర్పంచ్ సాంబయ్య,చింతం రాజేందర్ మాదిగ ,డబ్బా రవి మాదిగ, టైలర్ కుమార్ మహేంద్ర మాదిగ ,మచ్చిరెడ్డి కుమార్ మాదిగ,స్టీరింగ్ కుమార్ మాదిగ,కోయిల బిక్షపతి మాదిగ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయండి

**వేద న్యూస్, మరిపెడ:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మరిపెడ మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీ పరీక్షలులి నవంబర్ 21, 2025 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని జన విజ్ఞాన వేదిక మరిపెడ మండలం అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్, చెకుముకి కన్వీనర్ షేక్ సుభాన్ తెలియజేశారు. మండల అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ మరిపెడ మండలం నుండి ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులు మొత్తంగా 60 మంది పైగా చెకుముకి పరీక్ష రాస్తున్నారని అన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటారని, విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని, సృజనాత్మకతను వెలికి తీయడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహద పడుతుందని, అందువల్ల బాధ్యులందరూ చెకుముకి పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.

# ఉచిత వైద్య శిబిరం

**వేద న్యూస్, రుద్రూర్ :**



రుద్రూర్ మండల కేంద్రంలోని రాయకూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గురువారం రోజున ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి 137 మంది రోగులు హాజరు కాగా ఇందులో 33 మందికి కంటి శుక్ల ఆపరేషన్, 6గురు రోగులకు కన్నుగుడ్డు మీద శుక్లపటలము నుండి కన్ను కొలిక ఉన్నట్టు నిపుణులు నిర్ధారించి లయన్స్ కంటి ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ కోడ్ నెంబర్ 288 లో పిల్లలకు చాక్లెట్లు,బిస్కెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ అధ్యక్షులు లయన్ కె.వి మోహన్, కార్యదర్శి గుండూరు ప్రశాంత్ గౌడ్, జిల్లా చైర్మన్ లయన్ శ్యాంసుందర్ పహాడే సభ్యులు పుట్టి సాగర్, మాజీ ఎంపిటిసి అనిల్ పటేల్, క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు కంటి నిపుణులు సతీష్, సిబ్బంది, రోగులు, అంగన్వాడీ టీచర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీకి అంతా సిద్ధం

మూడో పేరాలో గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు తొలి దశలో పంపిణీ జరుగుతుందని, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకు రెండో దశగా నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు. ప్రతి నియోజకవర్గానికి సబ్‌కలెక్టర్ లేదా ఆర్డీవోను ప్రత్యేక అధికారిగా నియమించి, జిల్లా కలెక్టర్లు కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించాలని సూచించారు. నాలుగో పేరాలో మహిళా స్వయంసహాయక బృందాల ప్రాముఖ్యతను చాటేందుకు నియోజకవర్గ, మండల స్థాయిలో ప్రత్యేక ప్రారంభ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఆహ్వానించాలన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వం సిబ్బంది, మహిళా బృందాలు కలిసి ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి చీరలు అందించాలని సీతక్క సూచించారు. ఇల్లు ఇల్లుగా సాగనున్న ఈ పంపిణీ మహిళల ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందన్నారు. పంచవ విడత పేరాలో లబ్ధిదారుల నమోదు, పంపిణీ ప్రక్రియ మొత్తం యాప్‌లో అప్డేట్ అవుతుందని, పూర్తిస్థాయి సన్నద్ధతతో అధికారులు పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళల జీవితాల్లో ఆనందాన్ని నింపే పండుగలా సాగాలని, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రచారాన్ని మరింత విస్తరించాలని సీతక్క సూచించారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో, గ్రంథాలయ మెంబర్ ఇన్‌చార్జ్ డాక్టర్ బి. రాధిక రాణి అధ్యక్షతన నిర్వహించిన నేషనల్ లైబ్రరీ వీక్ ముగింపు కార్యక్రమంలో కేయూ విసి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంగ్లభాషపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని, పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే ఉన్న జ్ఞానాన్ని సారవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. చదువుతో పాటు జీవన, జీవ, భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటేనే జీవితంలో ఉన్నత స్థానం చేరుకోవచ్చని కేయూ విసి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఎంత సమయంలో ఎన్ని పుస్తకాలు చదివామన్నది ముఖ్యం కాదు వాటి ద్వారా ఎంత విజ్ఞానం సంపాదించామన్నదే ముఖ్య మైనదని చెప్పారు. పరిమిత వనరులతో విద్యార్థులకు అవసరమైన సదు పాయాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని, ప్రతి అవకా శాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాల్లో మోడల్‌గా నిలవాలని ఆయన కోరారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు అత్యంత భవిష్యత్తు ఉందని,




సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యసాధనకు కృషి చేయాలని, తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఎదగాలని సూచిం చారు. కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, రంగోలి, కృత్రిమ మేధా అవగా హన కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ఆచార్యుడు ఆచార్య రామేశ్వరం, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు, డాక్టర్ ఇజాక్ ప్రభాకర్, టి. జావేర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విభాగంలో శృతికి డాక్టరేట్

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) ఫార్మసీ విభాగం నుండి గడ్డే శృతి కి పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం. మోయినాబాద్ మండలంలోని చైతన్య (డీమ్డ్ టూ బి యూనివర్సిటీ), హిమాయత్‌నగర్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో, ఫార్మసీ విభాగానికి చెందిన గడ్డే శ్రుతి కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని విశ్వవిద్యాలయం ప్రదానం చేసింది. ప్రాస్పెక్టివ్ అండ్ రెట్రోస్పెక్టివ్ స్టడీస్ ఆన్ డయాబెటిస్ మెల్లిటస్ పేషెంట్స్ అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్ ద్వారా ఈగౌరవాన్ని అందుకున్నారు. ఈ పరిశోధనలో ఆచార్య శంకరయ్య పులిగిల్ల పర్యవేక్షణలో పనిచేశారు. పరిశోధన డయాబెటిస్ రోగులపై ముందుచూపు, గత వైద్య సమాచారాన్ని సమన్వయం చేస్తూ చికిత్సా విధానాలు, ఆరోగ్య ఫలితాలు, జీవన ప్రమాణా లపై విశ్లేషణాత్మకంగా దృష్టి సారించింది. ఈ అధ్యయనం ఫార్మసీ రంగంలో వైద్య విధానాలను మెరుగు పరిచేందుకు ఉపయోగపడే విలువైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డిగ్రీని చైతన్య యూనివర్సిటీ స్థాపకులు, చాన్సలర్ డాక్టర్. సి హెచ్.వి. పురుషోత్తం రెడ్డి అధికారికంగా ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో పరిశోధన దేశ అభివృద్ధికి అత్యంత కీలకం. ఇది విశ్వవిద్యాలయానికి గర్వకారణం. విద్యా పరిశోధన సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలి, ప్రజల ఆరోగ్యాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఆయన, చైతన్య విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగం సమాజానికి అవసరమైన, సృజనాత్మకమైన పరిశోధనలను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ – చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్. సిహెచ్. సాత్విక రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రవీందర్, డీన్ (రిసెర్చ్ డెవలప్మెంట్) ఆచార్య క్రిస్టఫర్, డీన్ (అడ్మినిస్ట్రేషన్) ఆచార్య ఎ. రాజు, డీన్ (ఫార్మసీ)



డాక్టర్ జి. కుమారస్వామి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య బి. రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీ సర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నా కొడుకును తిరిగి ఇవ్వగలరా?




- దేశాన్ని కలిచివేసిన ఢిల్లీ విద్యార్థి శౌర్య ఆత్మహత్య ఘటన
- మెట్రో స్టేషన్‌లో దూకి ప్రాణత్యాగం
- సూసైడ్ నోట్‌లో హృదయ విదారక వ్యాఖ్యలు
- వేదికపై అవమానించారనే కుటుంబ వేదన
- శౌర్య మరణం ఒక్క కుటుంబమే కాదు, మొత్తం సమాజాన్ని వేధించే ప్రశ్నలను లేవనెత్తింది

**వేద న్యూస్ డెస్క్:**

దేశ రాజధాని ఢిల్లీలో పదో తరగతి విద్యార్థి శౌర్య పాటిల్ ఆత్మహత్య దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. సెంట్రల్ ఢిల్లీలోని తన పాఠశాల నుంచి నేరుగా మెట్రో స్టేషన్‌కి వెళ్లిన శౌర్య, ఎత్తైన ప్లాట్‌ఫారమ్ నుంచి దూకి ప్రాణాలు తీసుకు న్నాడు. ప్రాణాలు కోల్పో యే ముందు రాసిన సూసైడ్ నోట్‌లో పేర్కొన్న విషయాలు విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను బయటపెట్టాయి. శౌర్య మరణం పాఠశాలలలో మానసిక వేధింపులు ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో మరోసారి వెలిగిచూపింది. పోలీసులు శౌర్య సంచిలో కనుగొన్న లేఖలో, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్ తనను ఏడాది పాటు నిరంతరం వేధించారని అతడు పేర్కొనడం హృదయ విదారకమైంది. "క్షమించండి మమ్మీ%ౕ% నేను మిమ్మల్ని మళ్లీ బాధ పెడుతున్నాను. పాఠశాలలో ఉపాధ్యాయులు అలా ఉన్నారు%ౕ% నేను ఏమి చెప్పను" అంటూ రాసిన మాటలు చదివిన వారందరినీ కంటతడి పెట్టించాయి. మరణానంతరం తన అవయవాలను దానం చేయాలని పేర్కొన్న శౌర్య, తనను ఈ దుస్థితికి నెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా కోరాడు. బాధ, భయం, ఒత్తిడితో నిండిన ఆ నోట్ చిన్నారులపై పాఠశాల వాతావరణం చూపిస్తున్న ప్రభావాన్ని స్పష్టం చేసింది.

తనపై జరుగుతున్న వేధింపుల గురించి తల్లిదండ్రులకు చెబితే, పాఠశాల నుంచి బహిష్కరిస్తామని ఉపాధ్యాయులు హెచ్చరించారని శౌర్య తన లేఖలో పేర్కొన్నాడు. పాఠశాల వాతావరణంలో తనకు సహాయం చేయాల్సిన వారు తానే నమ్మకంగా ఉండలేని పరిస్థితి కలిగించారని అతడు రాశాడు. ఒక సంవత్సరం కాలంగా అతడిని ఎగతాళి చేస్తూ, అందరి ముందు చిన్నబుచ్చే తీరు కొనసాగిందని పేర్కొనడం ఈ కేసును మరింత తీవ్రమైనదిగా చేస్తోంది. విద్యార్థుల్ని అర్థం చేసుకోవాల్సిన గురువులే ఒత్తిడి పెంచడం ఆత్మహత్యకు కారణమయ్యిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి సహాయం చేస్తామని తెలిపినట్లు శౌర్య తండ్రి తెలిపారు. అయితే, "నా కొడుకును తిరిగి ఇవ్వగలరా?" అని తన జవాబుతో ప్రిన్సిపల్‌ను దిగ్భ్రాంతికి గురి చేశానని కన్నీరుమున్నీరైన ఆయన చెప్పారు. ఈ స్పందనతో కుటుంబం ఎదుర్కొంటున్న వేదన ఎంత లోతైనదో అర్థమవుతోంది. శౌర్య మరణం ఒక్క కుటుంబమే కాదు, మొత్తం సమాజాన్ని వేధించే ప్రశ్నలను లేవనెత్తింది. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, హింసాత్మక వ్యాఖ్యలు, ఎగతాళి, శిక్షల పేరుతో అవమానాలు వీటన్నింటిపై పునర్నిర్వచనం అవసరమని నిపుణులు అంటున్నారు. శౌర్య మరణం ఒక ప్రమాదకర సంకేతమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో కఠిన మార్గదర్శకాలతో పాటు కౌన్సెలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.

## అవినీతికి అడ్డుకట్ట.. టీటీడీలో కొత్త బదిలీల విధానం

సుమారు రూ. 700 కోట్లకు పైగా కొనుగోళ్లు జరిపే ఈ కీలక విభాగంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ఠమైన నిబంధనలను అమలు చేయాలని నిర్ణయించింది. గతంలో ఈ విభాగంలో జరిగిన అవకతవకలు, నాణ్యతలేని సరుకుల కొనుగోళ్లపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా రూ. 350 విలువ చేసే శాలువాలను రూ. 1,300కు కొనుగోలు చేసి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్వయంగా వెల్లడించడం గమనార్హం. ఈ నేపథ్యంలో విజిలెన్స్ విచారణ ఆధారంగా ఇప్పటికే కొందరు సిబ్బందిని బదిలీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా బోర్డు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా మార్కెటింగ్ విభాగంలో ఏ అధికారి లేదా సిబ్బంది అయినా రెండేళ్లకు మించి పనిచేయడానికి వీల్లేదు. రెండేళ్ల తర్వాత తప్పనిసరిగా వారిని బదిలీ చేయనున్నారు. అంతేకాకుండా ఈ విభాగంలోకి ఎవరినైనా నియమించే ముందు వారి గత పనితీరు, అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ నివేదిక తీసుకోవాలనే నిబంధన పెట్టారు. కొనుగోళ్ల ప్రక్రియలోనూ మార్పులు చేస్తున్నారు. ఇప్పటివరకు 10–15 రోజులకోసారి హడావుడిగా సరుకులు కొనుగోలు చేస్తుండగా, ఇకపై మూడు నెలలకు ఒకసారి టెండర్లు పిలవాలని భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా సరుకుల నిల్వ కోసం గోదాములను సిద్ధం చేసుకోవాలని బోర్డు అధికారులకు సూచించింది. అలాగే శాలువాల వంటివి మంగళగిరి వంటి స్థానిక ప్రాంతాల నుంచి నేరుగా కొనుగోలు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని ఆదేశించింది. ఈ కొత్త నిబంధనలను త్వరలోనే అమలు చేసి, మార్కెటింగ్ విభాగంలో పారదర్శకత తీసుకురావాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

# ఫార్ములా - ఈ రేస్ కేసులో ఎలాంటి అవినీతి జరగలేదు..!

**– రేవంత్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందన్న వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శ**



**వేద న్యూస్, హైదరాబాద్ :**

ఫార్ములా – ఈ రేస్ కేసులో విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ నిర్ణయం కాంగ్రెస్ – బీజేపీ బిఆర్ఎస్ పార్టీపై కలసి చేస్తున్న కుట్రలో భాగమని ఆయన ఆరోపించారు. ఎలాంటి అవినీతి జరగని అంశాన్ని విచారణ పేరుతో బయటకు లాగడం రాజకీయ కక్ష్యసాధింపు చర్యేనన్నారు. మొదటి పేరాలో రేవంత్ రెడ్డి, బీజేపీ కలిసి కేటీఆర్‌ను ఆపడానికి ప్రయత్ని స్తున్నాయని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోందని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దృష్టి మళ్లించేందుకు కేసులను తెరపైకి తెస్తున్నారని వ్యాఖ్యానించారు. రెండో పేరాలో రెండేళ్లుగా ఫార్ములా – ఈ రేస్ పేరు తో చేస్తున్న విచారణ ఏమాత్రం ఫలితం ఇవ్వ లేదని, "కొండ తవ్వితే ఎలుక కూడా రాలేదు" అన్న దానికి ఇది ఉదాహరణ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దశలో కాంగ్రెస్ వైఫ ల్యాలను దాచుకు నేందుకు ఈ చర్యలు చేపడు తున్నాయని పేర్కొన్నారు. మూ డో పేరాలో ఫార్ములా – ఈ రేస్ కారణ ంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ప్రపంచ వ్యాప్తంగా పెరిగిందని, రాష్ట్రానికి అంతర్జా తీయ గుర్తింపు తీసుకువచ్చింది కేటీ ఆర్‌నేనని ప్రశాంత్ రెడ్డి హైలైట్ చేశారు. అక్రమ కేసులతో కేటీఆర్‌ను లేదా బిఆర్ఎస్‌ను కట్టడి చేయాల నుకోవడం కాంగ్రెస్ పొరపాటని హెచ్చరి ంచారు. నాలుగో పేరాలో కేటీఆర్‌కు బిఆర్ఎస్ పూర్తిగా అండగా ఉంటుందని, న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. "మీరు చేసే కుట్రలను న్యాయ స్థానాల్లోనే ఎదుర్కొంటాం" అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మరింత ఉద్రిక్తత పెంచే అవకాశంగా రాజకీయ వర్గాలు చూస్తున్నాయి.

# పూర్ణ కుటుంబానికి మంత్రి పరామర్శ

- తండ్రి మరణంతో దుఃఖంలో మలవత్ పూర్ణ
- ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- పూర్ణ తెచ్చిన గౌరవాన్ని సీతక్క స్మరణ

**వేద న్యూస్, నిజామాబాద్ :**

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి తెలంగాణకు పేరును ప్రపంచానికి పరిచయం చేసిన మలవత్ పూర్ణ ఇంటికి మంత్రి దానసరి సీతక్క వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. పూర్ణ తండ్రి మరణంతో ఇంటిలో నెలకొన్న విషాదాన్ని తెలుసుకుని సీతక్క ఆమెకు ధైర్యం చెప్పినట్లు తెలిపారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో అధికారుల పరామర్శ ప్రాధాన్యంగా మారింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మొహ్ద అలీ షబ్బీర్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి లు కూడా సీతక్కతో కలిసి పూర్ణ ఇంటిని సందర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, పూర్ణ విద్య, భవిష్యత్ అవకాశాలపై ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి నమ్మకం కల్పించారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం ముందుంటుందని అధి



కారులు తెలిపారు. పూర్ణ సాధించిన అరుదైన విజయాన్ని గుర్తుచేసు కుంటూ సీతక్క ఆమె తెచ్చిన గౌరవం తెలంగాణకు ఎంతో విలువైనదని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ప్రపంచంలోనే ఎత్తైన శిఖరాన్ని అధిగమించి రాష్ట్ర కీర్తిని ప్రపంచ వేదికపై నిలబెట్టిన పూర్ణ కోసం అన్ని విధాలా ప్రభుత్వం నిలబెడుతుందని వారు హామీ ఇచ్చారు.పూర్ణ కుటుంబం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో వారి పక్కనే నిలబడతామని సీతక్క మరోసారి స్పష్టం చేశారు. ఈ క్లిష్ట దశలో ప్రభుత్వ సహాయం, అధికారుల పరామర్శ కుటుంబానికి కొంత ఊరటనిచ్చినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై సాయన్న

**వేద న్యూస్, రుద్రూర్ :** రానున్న సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను గురువారం ఎస్సై సాయన్న పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, స్థానిక వాసులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా రెండు గ్రామాలల్లోని రాజకీయ పరిస్థితుల గురించి ఆరా తీశారు. పోలింగ్ రోజున అవసరమైన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.



వేద న్యూస్

శుక్రవారం, నవంబర్ 21, 2025

# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

- కొల్లాపూర్‌లో కేంద్రాలను ప్రారంభించిన మంత్రి జూపల్లి
- కుడికిల్ల, నార్లాపూర్ కేంద్రాల ప్రారంభం

**వేద న్యూస్, కొల్లాపూర్ :**



కొల్లాపూర్ నియోజకవర్గంలోని కుడికిల్ల, నార్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలిసి ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని, తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి పేరాలో కొనుగోలు కేంద్రాలన్నీ ప్రతిరోజూ అధికారులు పరిశీలించాలని, ఏ మాత్రం జాప్యం లేకుండా ధాన్యం స్వీకరించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వారి ఖాతాల్లో నిధులు వేగంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండో పేరాలో ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు రసీదు ఇవ్వడం తప్పనిసరి అని మంత్రి అన్నారు. ధాన్యం కేంద్రానికి ఇచ్చిన తర్వాత రైతులకు మరెంత సంబంధం ఉండదని, మిల్లులకు తరలింపు, నిల్వ వంటి బాధ్యతలు పూర్తిగా అధికారులు, నిర్వాహకులవేనని స్పష్టం చేశారు. మూడో పేరాలో కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, విశ్రాంతి వసతులు, సంరక్షణ షెడ్లు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని, అలా చేస్తే న్యాయమైన ధర మరియు వేగవంతమైన చెల్లింపు లభిస్తుందని ఆయన చెప్పారు. గ్రామీణ రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు పంట కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చుతున్నాయని స్థానిక అధికారులు పేర్కొన్నారు.

# రామయ్య విద్యా సేవలు మరువలేనివి

**వేద న్యూస్, హైదరాబాద్ :**




ప్రముఖ విద్యావేత్త, ఐఐటీ రామయ్యగా పేరొందిన చుక్కా రామయ్య 100వ పుట్టిన రోజు సందర్భంగా పలువురు నేతలు హైద రాబాద్ విద్యానగర్‌లో ఆయన నివాసాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్సీ నర్సి రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి, మాడభూషి శ్రీధర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. శతాబ్ది వేడుకల సందర్భంగా రామయ్య విద్యా సేవలను నాయ కులు స్మరించారు. వేలాది మంది విద్యార్థుల భవి ష్యత్తును తీర్చిదిద్దడంలో ఆయన పోషించిన పాత్రను ప్రసంశిస్తూ, విద్యా రంగంలో ఆయన వేసిన పునాది ఇప్పటికీ విద్యార్థులకు ఆదర్శమని వారు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోని సామ ర్థ్యాన్ని వెలికితీసే గురువుగా రామయ్య ఖ్యాతిని గుర్తు ఓచేశారు. విద్యానగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాజకీయ నాయ కులు, విద్యారంగ ప్రము ఖులు పాల్గొని రామ య్యపై గౌరవాన్ని వ్యక్త పరిచారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా నేతలు పుష్పగుచ్ఛాలు అర్పించి, ఆయన్ను సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో ఇలాంటి మహ నీయుల సేవలు కొత్త తరాలకు ఆదర్శమని వ్యాఖ్యానించారు. చుక్కా రామయ్య శతజయంతి సందర్భంగా విద్యా రంగ అభి వృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని నేతలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభి వృద్ధి, విద్యార్థుల అవకాశాల పెరుగుదల దిశగా ఇలాంటి మహనీయుల స్ఫూర్తి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు.

# ఘనంగా వరల్డ్ హెరిటేజ్ వీక్

- నిడిగొండలో..

**వేద న్యూస్, వరంగల్:**





ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా జనగామ జిల్లా, రఘునా థపల్లి మండలం, నిండిగొండ గ్రామంలో పాఠశాల విద్యార్థుల్లో వారసత్వ పరిరక్షణపై గురువారం అవగాహన కల్పించారు. తెలంగాణ హెరిటేజ్ శాఖ ఆధ్వర్యంలో నిడిగొండలోని కాకతీయ కాలం నాటి త్రికూటాలయంలో ప్రత్యే క సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన, పెయింటింగ్, క్విజ్ పోటీలు విజ యవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్కియాలజీ విభాగం అసి స్టెంట్ డైరెక్టర్ బుజ్జి, బాబు, స్థపతి రఘువీర్, టార్చ్ స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థపాక కార్యదర్శి, చరిత్రకారుడు అరవింద్ ఆర్య, ఆ సంస్థ సభ్యులు, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ వ్యవస్థపాక కార్యదర్శి సి.హెచ్. శ్యామ్ సుందర్, ప్రముఖ పర్యావరణవేత్త పిట్టల రవిబాబు హాజరయ్యారు. వివిధ పాఠశా లలకు చెందిన 120 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులూ పాల్గొన్నారు. వారసత్వ సంపదను కాపాడాల్సిన అవసరం, చారిత్రక కట్టడాల ప్రాముఖ్యత, మన ప్రాంతీయ పురాతన నిర్మాణాల ప్రత్యేకతలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. వ్యాస రచన, పెయిం టింగ్ , ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదా నం చేశారు

# వాట్సాప్ గ్రూపుల పేరుతో కొత్త మోసాలు

- జాగ్రత్తగా ఉండాలని పోలీసుల హెచ్చరిక
- లింక్‌లు క్లిక్ చేస్తే ప్రమాదంలో ఫోన్, డేటా - తెలంగాణ పోలీస్




**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ పోలీస్ తాజాగా వాట్సాప్‌లో జరుగుతున్న కొత్త రకం మోసాలపై ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. తెలియని వ్యక్తులు యాడ్ చేసిన గ్రూపుల్లో చేరడం ప్రమాద కరమ ని, ఇలాంటి గ్రూపుల్లో ఎక్కువగా క్రిప్టో, ఇన్వెస్ట్ మెంట్ టీమ్‌లు పేరుతో మోసాలు జరుగుతు న్నాయని పోలీసులు తెలిపారు. దొంగలు డబ్బు రెట్టింపు చేస్తామని ప్రలోభ పెట్టి, బాధితుల్ని గ్రూపుల్లో చేర్చుతారని, గ్రూపుల్లో వచ్చే లింకులను క్లిక్ చేసిన పక్షంలో ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం దొంగి లించడానికి ఇవి ప్రధాన వేదికలుగా మారా యని పోలీసులు చెప్పారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమానాస్పద గ్రూపుల్లో ఉండ కూడదని, చిన్నపాటి లాభాల ఆశతో స్కామ్‌లకు బలికాకూడదని సూచించారు. ఇలాంటి వాట్సాప్ గ్రూపులను వెంటనే బ్లాక్ చేసి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని హితవు పలికారు. సైబర్ భద్రత కోసం జాగ్రత్తలు పాటించడం అత్యవ సరమని, మోసగాళ్ల కొత్త పద్ధతులను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలంగాణ పోలీస్ తెలిపింది

# ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ చేయాలి

- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

స్వచ్ఛ ఆటో లు వారికి కేటాయించిన జాబితాలోని ప్రతి గృహం నుండి చెత్త సేకరణ చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం నగర పరిధి 60 వ డివిజన్ పరిధి లోని ఎస్ బిహెచ్ కాలనీ, టీచర్స్ కాలనీ ఫేజ్ 1,2, విజయ పాల్ కాలనీ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 60వ డివిజన్ పరిధిలో ఉన్న ఆరు ఆటోల రూట్ల నిర్వహణను పరిశీలించి, అందులో 5 ఆటోలు సుమారు 95 శాతం పని చేస్తున్నాయని మిగతా ఆటో 65శాతం మాత్రమే ఉందని గుర్తించిన కమిషనర్ రెగ్యులర్ గా ఆటో క్షేత్ర స్థాయిలో నిర్దేశిత చెత్త సేకరణ చేయాలని హెచ్చరించారు. చెత్త ను మొత్తం కలిపి కాకుండా తడి పొడి గా వేరు చేసి అందించేలా చూడాలని అన్నారు. ఎస్బి హెచ్ కాలనీని సందర్శించే క్రమం లో తమ ప్రాంతం లోతట్టు గా ఉందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకోరాగా ఈ ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఈ నీ ఆదేశించారు. టీచర్ కాలనీ ఫేజ్ 2లో ఆక్రమణలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా టిపిబిఓ ను పరిశీలించి విచారణ నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో రూట్ ఆప్టిమైజేషన్ బాగుందని, కాని చెత్తను వేరుగా అందించడం లేదని అట్టి అంశంపై దృష్టి సారించాలని కమిషనర్ అన్నారు. బయో కంపోస్ట్ యూనిట్ లు సక్రమం గా నిర్వహించాలని కమిషనర్ ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఈఈ రవి కుమార్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ప్రపంచ వారసత్వ వారోత్సవం


**వేద న్యూస్, రఘునాథపల్లి:**




ప్రపంచ వారసత్వ వారోత్సవాల (వరల్డ్ హెరి టేజ్ వీక్) సందర్భంగా జనగామ జిల్లా, రఘు నాథపల్లి మండలం, నిండిగొండ గ్రామం లో పాఠశాల విద్యార్థుల్లో వారసత్వ పరిరక్షణపై అవ గాహన కల్పించేందుకు తెలంగాణ హెరిటేజ్ శాఖ ఆధ్వర్యంలో నిడిగొండ లోని కాకతీయ కాలం నాటి త్రికూ టాలయం లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన, పెయింటింగ్, క్విజ్ పోటీలు విజ యవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆర్కియాలజీ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, బాబు, స్థపతి రఘువీర్, టార్చ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థపాక కార్యదర్శి, చరిత్రకారుడు అరవింద్ ఆర్య, ఆ సంస్థ సభ్యులు, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ వ్యవస్థపాక కార్యదర్శి సి.హెచ్. శ్యామ్ సుందర్, ప్రముఖ పర్యావరణవేత్త పిట్టల రవిబాబు, హాజరయ్యారు. వివిధ పాఠశాలలకు చెం దిన 120 మంది కి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపా ధ్యాయులు పాల్గొ న్నారు. వారసత్వ సంపదను కాపాడాల్సిన అవసరం, చారిత్రక కట్టడాల ప్రాముఖ్యత, మన ప్రాంతీయ పురాతన నిర్మాణాల ప్రత్యేకతలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల లక్ష్య మని నిర్వాహకులు తెలిపారు. వ్యాస రచన, పెయి ంటింగ్ , ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనం

**వేద న్యూస్,బోయినిపల్లి :**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయుల సమావేశానికి ప్రతి గ్రామం నుండి దాదాపుగా 100 మంది సోషల్ మీడియా వారియర్స్ విచ్చేసి తమకు పార్టీ మీదున్న అభిమానం కేసీఆర్, చేసిన అభివృద్ధి పనుల గురించి అద్భుతంగా వివరించి వారు పార్టీ కోసం గ్రామంలో పనిచేసిన అనుభవాల గురించి తెలియజేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఇలానే ప్రతి ఒక్కరు కష్టపడాలని రానున్న రోజుల్లో అధికారం మనదే మళ్ళీ కేసీఆర్, ముఖ్యమంత్రి గా వస్తారని డాక్టర్ అమిత్ కుమార్, వారికి భరోసా ఇచ్చారు. సోషల్ మీడియాలో ఎవరికీ ఇబ్బంది కలిగిన లీగల్ సెల్ కూడా మనకు అందుబాటులో ఉందని తెలియజేశారు. ఆరు గ్యారంటీల అమలు పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ తెలంగా ణ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో ప్రజల దృష్టి మరలచే ందుకే డైవర్ట్ పాలిటెక్ చేస్తూ కాలయాపన చేస్తుంది తప్ప ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు రానున్న స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, కాబట్టి సోషల్ మీడియా వారియర్స్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి మోసాలను ఎప్పటికప్పుడు గ్రామాలలో ప్రజలకు వివరించాలని, స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటే విధంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి కెసిఆర్ సార్ పదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో కేసీఆర్, రావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. అలాగే స్తంభంపల్లి మాజీ సర్పంచ్ అక్కెనపల్లి కరుణాకర్, మాట్లాడుతూ ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన కాగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలు చూస్తున్నారు కాబట్టి మనం మన గ్రామాల్లో వాడ వాడ తిరుగుతూ మళ్లీ కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను చైతన్యం చేస్తూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ మీడియా వారియర్స్ కమల్ గౌడ్, కన్నం సాగర్, కోటి, జగన్, చెందు, తుంటి మధు, శంకరయ్య, శివ, పరశురాం ,నరేష్, మంత్రి మధు, అక్షయ్, ప్రశాంత్, ప్రీతం, రషీద్, పెంచల మహేష్, పేరుక మహేష్,అలాగే టిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

# ధర వ్యూహాలపై అవగాహన

- జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో..

**వేద న్యూస్, జమ్మికుంట:**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట అర్థశాస్త్ర విభా గం ఆధ్వర్యంలో విస్తృతోపాన్యాసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. విద్యార్థులకు 'ధర వ్యూహాలు' అనే అంశంపై విస్తృపాన్యాసం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని అర్థశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఆడపు లక్ష్మీనారాయణ సంస్థలు అనుసరించే వివిధ ధర వ్యూహాల గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సంస్థలు నూతన కృత్రిమ మేధా ఆధారిత ధర పద్ధతుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్, అర్థశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రాజేంద్రం, సామాజిక శాస్త్రాల అధ్యాపకులు డాక్టర్ మాధవి డాక్టర్ రవి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# డాక్టర్ శేషు కుమార్ పై కేసు నమోదు..!

**వేద న్యూస్, హనుమకొండ :**



హనుమకొండలోని కాకాజి కాలనీలో డాక్టర్ శేషు కుమార్ జివిఎల్ఎస్ డెంటల్, ఇంప్లాంట్ సెంటర్ ని గత కొన్ని సంవత్సరాలుగా నడుపుతున్నాడు. సదర్ దంత వైద్యుడు తనకు ఎండీఎస్ డిగ్రీ లేకపోయిన డిజిటల్ ప్రచరణాలు ఇస్తూ గత కొద్ది కాలంగా నగర ప్రజలను మోసం చేస్తున్నాడని, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ అధికారులు రాష్ట్ర దంత వైద్య మండలి, హనుమకొండ కలెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర దంత మండలి, జిల్లా వైద్యాధికారి ప్రాథమిక విచారణ జరిపి సదరు డాక్టర్ శేషు కుమార్ ఎటువంటి ఎండీఎస్ డిగ్రీ పట్టా లేకుండా వైద్యం చేస్తు ప్రజలను మోసం చేస్తున్నట్టు నిర్ధారించి సదరు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కాగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ట్రాక్టర్ ను ఢీ కొట్టిన టిప్పర్..!

**వేద న్యూస్,బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామంలో కూలి పనికి వెళ్తున్న ట్రాక్టర్ అతివేగంతో వచ్చిన టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమా దంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా అందులో ఇద్దరు మహిళలు ఒక్కరు ట్రాక్టర్ డ్రైవర్, టిప్పర్ డ్రైవర్ ఉన్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియనున్నాయి.

# ప్రపంచ టెలివిజన్ దినోత్సవం

- సమాచార యుగంలో టీవీ ప్రాధాన్యం
- డిజిటల్ యుగంలో మారుతున్న మీడియా అలవాట్లు
- భవిష్యత్ మాధ్యమంగా టెలివిజన్ అవకాశాలు

**వేద న్యూస్ డెస్క్:**


ప్రపంచ టెలివిజన్ దినోత్సవం అనేది కేవలం ఒక క్యాలెండర్ తేదీ కాదు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాచార, వినోద, విద్యా రంగాలపై టెలివిజన్ చూపిన ప్రభావానికి గుర్తు. సమాచార ప్రసారం వ్యవస్థల్లో కచ్చితమైన పాత్ర పోషించాలనుకుంటే, టీవీ పుట్టుక ఒక కీలక దశ. ఎన్నో దశాబ్దాలుగా వార్తలు, చరిత్రాత్మక ప్రసంగాలు, అత్యవసర పరిస్థితుల హెచ్చరికలు, జాతీయ ఉత్సవాలు ఈ అన్నింటినీ ప్రజలకు వేగంగా అందించడంలో టీవీ కీలకంగా నిలిచింది.డిజిటలైజేషన్ ప్రపంచాన్ని కొత్త దిశలో నడిపిస్తున్నప్పటికీ, టెలివిజన్ తన ప్రత్యేక స్థానాన్ని కోల్పోలేదు. స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు సమాచార వినిమయాన్ని మలిచినా, బహుళ శ్రేణి ప్రేక్షకులకు చేరువవడంలో టీవీకి ఉన్న సామర్థ్యం ఇంకా అపారమే. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విశ్వసనీయ సమాచార వనరుగా ఇప్పటికీ టీవీకే ఎక్కువ ఆదరణ ఉంది. కుటుంబం మొత్తం కలిసి ఒకే స్క్రీన్ ముందు కూర్చొని కార్యక్రమాలు చూసే సంస్కృతి కూడా ఇది అందించిన సామాజిక అనుబంధం.ంతర్జాతీయంగా కూడా టెలివిజన్ మానవ నిర్మిత సంక్షోభాలు, యుద్ధాలు, ప్రకృతి విపత్తులు, రాజకీయ మార్పులు ఈ అన్నింటినీ ప్రపంచానికి చూపిన అద్దం. గల్ఫ్ వార్ నుంచి 9/11 దాడుల వరకు, టీవీ ప్రసారాలే ప్రపంచ స్పందనకు దారితీశాయి. వార్తా ఛానళ్ల బలపడటం, ప్రైవేట్ మీడియా రంగ అభివృద్ధి, పరిశోధనాత్మక జర్నలిజం

కానీ దీనితో పాటు బాధ్యతల భారం కూడా పెరిగింది. పక్షపాత వార్తలు, అత్యుత్సాహ వ్యాఖ్యానాలు, అతిశయోక్తి, సెన్సేషనలిజం వంటి సమస్యలు కూడా టెలివిజన్ మీదే పడతాయి. ప్రేక్షకుల నమ్మకాన్ని దెబ్బతీసే ఈ ధోరణులు ప్రపంచాన్ని ఎక్కడికో తీసుకెళ్తున్నాయి. అందుకే టెలివిజన్ రంగంలో నైతిక ప్రమాణాలు, విశ్వసనీయత, బాధ్యతాయుత ప్రసారాలు మరింత ముఖ్యంగా మారాయి.డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు టీవీకి పోటీగా నిలిచినప్పటికీ, అవి ప్రత్యామ్నాయం కాదు. పెద్ద ఈవెంట్లు, స్పోర్ట్స్, ఎలక్షన్ కవరేజ్, లైవ్ డిబేట్లు ఈ రంగాల్లో ఇప్పటికీ టీవీకే అదుపు. ఈ లైవ్ అనుభవాన్ని మొబైల్ స్క్రీన్‌లు అందించలేవు. టీవీ పట్ల విశ్వాసం ఇంకా ప్రపంచవ్యాప్తంగా లక్షల కుటుంబాల్లో అలాగే కొనసాగుతోంది.అదే సమయంలో, టీవీ తన రూపాన్ని కూడా మార్చుకుంటోంది. స్మార్ట్ టీవీలు, ఓటిటి ఇంటిగ్రేషన్, ఇంటరాక్టివ్ కంటెంట్, హై-డెఫినిషన్ ప్రసారాలు, స్థానిక భాషా ఛానళ్ల పెరుగుదల ఇవి టెలివిజన్‌ను మరింత సమగ్ర మాధ్యమంగా మార్చాయి. దేశాల్లో సాంస్కృతిక పరిరక్షణ, స్థానిక కళలను ప్రోత్సహించడం, కొత్త ప్రతిభలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కూడా టీవీ కీలక పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం ప్రపంచం ఫేక్ న్యూస్, ప్రొపగాండా, డిజిటల్ మానిప్యులేషన్ వంటి సవాళ్లు ఎదుర్కొంటున్న వేళలో, బాధ్యతాయుత టెలివిజన్ అవసరం మరింత పెరిగింది.

సత్యాన్ని గుర్తించగలిగే ప్రామాణిక వేదికగా టీవీ నిలిస్తే, ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుంది. ప్రజల అభిప్రాయాలను ఆరోగ్యకర దిశగా ప్రభావితం చేసే శక్తి టీవీకి ఉన్నందున, ఈ రోజు ఆ పాత్రను మళ్లీ గుర్తు చేసే సందర్భం.అందుకే ప్రపంచ టెలివిజన్ దినోత్సవం మనకు ఒక సందేశం ఇస్తుంది సమాచారం శక్తి, ఆ శక్తిని సమాజం కోసం సద్వినియోగం చేయడం బాధ్యత. టెలివిజన్ భవిష్యత్తు సాంకేతికతలో కాదు, నమ్మకంలో ఉంది. నిష్పక్షపాత ప్రసారం కొనసాగితే టీవీ ఇంకా ఎన్నో దశాబ్దాలు ప్రపంచానికి మానసిక అద్దంగానే నిలుస్తుంది.కానీ దీనితో పాటు బాధ్యతల భారం కూడా పెరిగింది. పక్షపాత వార్తలు, అత్యుత్సాహ వ్యాఖ్యానాలు, అతిశయోక్తి, సెన్సేషనలిజం వంటి సమస్యలు కూడా టెలివిజన్ మీదే పడతాయి. ప్రేక్షకుల నమ్మకాన్ని దెబ్బతీసే ఈ ధోరణులు ప్రపంచాన్ని ఎక్కడికో తీసుకెళ్తున్నాయి. అందుకే టెలివిజన్ రంగంలో నైతిక ప్రమాణాలు, విశ్వసనీయత, బాధ్యతాయుత ప్రసారాలు మరింత ముఖ్యంగా మారాయి.డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు టీవీకి పోటీగా నిలిచినప్పటికీ, అవి ప్రత్యామ్నాయం కాదు. పెద్ద ఈవెంట్లు, స్పోర్ట్స్, ఎలక్షన్ కవరేజ్, లైవ్ డిబేట్లు ఈ రంగాల్లో ఇప్పటికీ టీవీకే అదుపు. ఈ లైవ్ అనుభవాన్ని మొబైల్ స్క్రీన్‌లు అందించలేవు. టీవీ పట్ల విశ్వాసం ఇంకా ప్రపంచవ్యాప్తంగా లక్షల కుటుంబాల్లో అలాగే కొనసాగుతోంది.అదే సమయంలో, టీవీ తన రూపాన్ని కూడా మార్చుకుంటోంది. స్మార్ట్ టీవీలు, ఓటిటి ఇంటిగ్రేషన్, ఇంటరాక్టివ్ కంటెంట్, హై-డెఫినిషన్ ప్రసారాలు, స్థానిక భాషా ఛానళ్ల పెరుగుదల ఇవి టెలివిజన్‌ను మరింత సమగ్ర మాధ్యమంగా మార్చాయి. దేశాల్లో సాంస్కృతిక పరిరక్షణ, స్థానిక కళలను ప్రోత్సహించడం, కొత్త ప్రతిభలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కూడా టీవీ కీలక పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం ప్రపంచం ఫేక్ న్యూస్, ప్రొపగాండా, డిజిటల్ మానిప్యులేషన్ వంటి సవాళ్లు ఎదుర్కొంటున్న వేళలో, బాధ్యతాయుత టెలివిజన్ అవసరం మరింత పెరిగింది. సత్యాన్ని గుర్తించగలిగే ప్రామాణిక వేదికగా టీవీ నిలిస్తే, ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుంది. ప్రజల అభిప్రాయాలను ఆరోగ్యకర దిశగా ప్రభావితం చేసే శక్తి టీవీకి ఉన్నందున, ఈ రోజు ఆ పాత్రను మళ్లీ గుర్తు చేసే సందర్భం.అందుకే ప్రపంచ టెలివిజన్ దినోత్సవం మనకు ఒక సందేశం ఇస్తుంది సమాచారం శక్తి, ఆ శక్తిని సమాజం కోసం సద్వినియోగం చేయడం బాధ్యత. టెలివిజన్ భవిష్యత్తు సాంకేతికతలో కాదు, నమ్మకంలో ఉంది. నిష్పక్షపాత ప్రసారం కొనసాగితే టీవీ ఇంకా ఎన్నో దశాబ్దాలు ప్రపంచానికి మానసిక అద్దంగానే నిలుస్తుంది.టెలివిజన్ మానవ నిర్మిత సంక్షోభాలు, యుద్ధాలు, ప్రకృతి విపత్తులు, రాజకీయ మార్పులు ఈ అన్నింటినీ ప్రపంచానికి చూపిన అద్దం. గల్ఫ్ వార్ నుంచి 9/11 దాడుల వరకు, టీవీ ప్రసారాలే ప్రపంచ స్పందనకు దారితీశాయి. వార్తా ఛానళ్ల బలపడటం, ప్రైవేట్ మీడియా రంగ అభివృద్ధి, పరిశోధనాత్మక జర్నలిజం

# మరో తుఫాన్ ముప్పు సూచన

**అమరావతి, వేద న్యూస్:**



ఆంధ్రప్రదేశ్‌పై మళ్లీ తుఫాన్ ముప్పు మేఘాలు కమ్ముకుంటున్నాయి. 22 నవంబర్ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తాజా హెచ్చరికలు జారీ చేసింది. ఈ వ్యవస్థ పశ్చిమ%-%వాయువ్య దిశగా కదులుతూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో వాయుగుండంగా బలపడనుందని అధికారులు తెలిపారు. అనంతరం ఇది మరింత బలపడి నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్‌గా మారి ఆంధ్ర తీరం వైపు కదిలే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. తుఫాన్ ప్రభావం నవంబర్ 26 నుంచి 29 మధ్య కాలంలో స్పష్టంగా కనిపించనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నాలుగు రోజుల్లో తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, రాయలసీమ జిల్లాల్లో విస్తృతంగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. 26న ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు, 27 మరియు 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, 29న మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. 30న కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగవచ్చని సూచించారు. ఈ పరిస్థితుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా మత్స్యకారులు బంగాళాఖాతంలో లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లకుండా హెచ్చరించారు. తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ ఉండాలని అధికారులు కోరారు. ఇదిలా ఉంటే, గురువారం ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముండగా, శుక్రవారం కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఇదే పరిస్థితి కొనసాగనుందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. తుఫాన్ తీవ్రతపై వచ్చే 48 గంటలు కీలకమని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

# ఆపరేషన్ 'సంభవ్' కొనసాగుతుంది



- ఏపీ డీజీపీ
- మారేడుమిల్లిలో రెండు ఎన్‌కౌంటర్లు 13 మంది మావోస్తులు హతం
- 50 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**అమరావతి, వేద న్యూస్:**

ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు చట్రాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చేపట్టిన ఆపరేషన్ 'సంభవ్' విజయవంతంగా కొనసాగుతున్నదని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రంపచోడవరానికి చేరుకున్న ఆయన, ఏజెన్సీ ప్రాంతాలపై ఏరియల్ సర్వే చేసి, మారేడుమిల్లిలో ఇటీవల జరిగిన రెండు వరుస ఎన్‌కౌంటర్ల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఏకే - 47లు, రైఫిల్స్, పేలుడు సామగ్రిని ఆయనే స్వయంగా పరిశీలించారు. డీజీపీ మాట్లాడుతూ, మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. రెండు రోజుల వ్యవధిలో జరిగిన ఈ సంఘటనల్లో కీలక అగ్రనేతలు నేలరాలడం ఆపరేషన్ సంభవ్‌కు పెద్ద విజయం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన చర్యల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌ను గుర్తుచేసుకున్న డీజీపీ, అప్పటికే లొంగిపోవాలని మావోయిస్టులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న కంబింగ్ ఆపరేషన్లు, పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాల సమన్వయంతో సాగుతున్నాయని వివరించారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా పలు జిల్లాల్లో విస్తృత శోధనలు జరిపినట్లు చెప్పారు. మావోయిస్టు ప్రభావం లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. అదుపులోకి తీసుకున్న మావోయిస్టులను వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పర్చగా, వారికి న్యాయపరమైన రిమాండ్ విధించబడినట్లు అధికారులు తెలిపారు.

# తిరుమల కల్తీ నెయ్యి కేసు వేగవంతం

- వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాద్‌లో ప్రశ్నిస్తున్న సిట్
- పీఏ ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు కీలక దశలోకి



**అమరావతి, వేద న్యూస్:**

తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం ఆరోపణలు తీవ్రతరమైన నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో మాజీ టీటీడీ ఛైర్మన్, వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డిని సిట్ అధికారులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనే ప్రశ్నిసు న్నారు. విచారణకు విజయవాడకు హాజరుకావలసిందిగా ముందుగా నోటీసులు పంపినా, తాను రాలేనని సుబ్బారెడ్డి తెలియజేయడంతో అధికారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. సుబ్బారెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో నెయ్యి సరఫరా ఒప్పందాలు, వాటిని కుదుర్చుకునే ప్రక్రియ, లడ్డూ తయారీకి వినియోగించిన పదార్థాల నాణ్యతపై తీసుకున్న నిర్ణయాలుఇవన్నీ సిట్ విచారణ ప్రధాన అంశాలుగా ఉన్నాయి. నెయ్యి సరఫరా చేసిన సంస్థల ఎంపిక, టెండర్ విధానాలు, నాణ్యత తనిఖీలు ఎలా జరిగాయో అన్న దానిపై కూడా అధికారులు వివరాలు రాబడుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు అప్పన్నను సిట్ అరెస్ట్ చేసి విచారించింది. ఆయన ఇచ్చిన కీలక సమాచారం ఆధారంగానే ఇప్పుడు సుబ్బారెడ్డిపై ప్రశ్నలు కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. అప్పన్న వాంగ్మూలం కేసు దర్యాప్తుకు దిశానిర్దేశం చేసినట్లు విచారణ వర్గాలు సూచిస్తున్నాయి. సుబ్బారెడ్డిపై జరుగుతున్న విచారణతో కేసు కీలక దశలోకి ప్రవేశించింది. ఈ దర్యాప్తు అనంతరం ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయన్న దానిపై రాజకీయ, ధార్మిక వర్గాలు వేలెత్తి చూస్తున్నాయి. తిరుమల ఆలయ ప్రసాద నాణ్యతకు సంబంధించిన ఈ కేసు ప్రజల్లో విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# డీకేపల్లిలో జలహారతిలో నారా భువనేశ్వరి



- కుప్పానికి చేరిన నీటితో ప్రజల్లో హర్షాతిరేకం
- హంద్రినీవా నీటిని తీసుకొచ్చినందుకు ప్రజల కృతజ్ఞత

**అమరావతి, వేద న్యూస్:**

కుప్పం నియోజకవర్గ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నీటి సమస్యకు పరిష్కారం లభించిన సందర్భంగా డీకేపల్లిలో జరిగిన జలహారతి కార్యక్రమంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. హంద్రినీవా ప్రాజెక్ట్ నీరు కుప్పానికి చేరుకోవడంతో ప్రజల్లో నెలకొన్న ఆనందం, ఉపశమనం జలహారతి వేదికలో స్పష్టంగా కనిపించింది. భువనేశ్వరి ఈ అనుభవాన్ని "హృదయాన్ని హత్తుకున్న క్షణం"గా అభివర్ణించారు. త్రాగునీరు, సాగునీరు రెండూ అందుబాటులోకి రావడంతో కుప్పం ప్రజలు వ్యక్తం చేసిన ఆనందాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. నీటి కొరతతో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామాలు ఇప్పుడు జీవంతో నిండిపోతున్నాయని పేర్కొన్నారు. హంద్రినీవా ప్రాజెక్ట్‌ను కుప్పానికి తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని, ఆయనపై ప్రజలు వ్యక్తం చేస్తున్న కృతజ్ఞత అపారమని భువనేశ్వరి తెలిపారు. జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, మహిళలు, రైతులు నీటి చేరికతో తమ జీవితాల్లో వచ్చిన మార్పులను భువనేశ్వరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా తనపై కుప్పం ప్రజలు చూపుతున్న ప్రేమ, ఆప్యాయత ఎన్నటికీ మర్చిపోలేనివని ఆమె భావోద్వేగంతో అన్నారు. సేవ అనే భావనతో కుప్పం ప్రజలతో ఉన్న అనుబంధం మరింత బలపడుతుందని భువనేశ్వరి పేర్కొన్నారు. హంద్రినీవా నీటి చేరికతో ప్రాంతంలోని వ్యవసాయ పరిస్థితులు, త్రాగునీటి సమస్యలు గణనీయంగా మెరుగుపడతాయన్న ఆశాభావం ప్రజల్లో కనిపిస్తోంది. జిల్లా అధికారులతో కలిసి భువనేశ్వరి ప్రాజెక్ట్ పురోగతిని కూడా సమీక్షించినట్లు సమాచారం.

వేద న్యూస్

శుక్రవారం, నవంబర్ 21, 2025

# అండాలను ఫ్రీజ్ చేశా..

- 29 ఏళ్లకే: ఉపాసన
- 39 ఏళ్లలో కవల పిల్లలకు జన్మనివ్వబోతున్న చరణ్ దంపతులు



**వేద న్యూస్, డెస్క్:**

టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ భార్య, వ్యాపారవేత్త ఉపాసన కామినేని కొణిదల ఇటీవల ఐఐటీ హైదరాబాద్‌లో పాల్గొన్న ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీశాయి. ముఖ్యంగా ఎగ్ ఫ్రీజింగ్ పై ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద సంచలనం సృష్టించాయి. ఈ వివాదం పెరుగుతున్న నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందిస్తూ తన అనుభవాలను, నిర్ణయాల కారణాలను స్పష్టంగా వివరించారు.ఉపాసన తన ఎక్స్ అకౌంట్‌లో చేసిన తాజా పోస్టులో"నేను 27 ఏళ్ల వయస్సులో పెళ్లి చేసుకున్నాను. 29 ఏళ్ల వయస్సులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా నా అండాలను ఫ్రీజ్ చేయాలనుకున్నాను. 36 ఏళ్లలో మా మొదటి కుమార్తె పుట్టింది. ఇప్పుడు 39 ఏళ్ల వయస్సులో కవల పిల్లలకు జన్మనివ్వ బోతున్నాను" అని వెల్లడించారు.తన వ్యక్తిగత అనుభవాలను, ఆ నిర్ణయాల వెనుక ఉన్న ఆలోచనలను పంచుకోవడమే తన ఉద్దేశమని చెప్పారు.ఉపాసన చేసిన సలహా.,కెరీర్ పై దృష్టి పెట్టే మహిళలు తమ అండాలను ముందుగానే ఫ్రీజ్ చేసుకోవచ్చు.,అనేది విధంగా, దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసింది. డాక్టర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, సాధారణ మహిళలు..ఇందులో తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఆధునిక మహిళలకు ఇది ఒక బీమా లాంటిదని కొందరు అభిప్రాయపడగా, ఫెర్టిలిటీ చికిత్సల ఖర్చు, ఫలితాలు హామీగా ఉండకపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ పలువురు విమర్శించారు.ఉపాసన అయితే ఈ చర్చ సానుకూల దిశగా సాగుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. "సమాజంలో మహిళల ఆరోగ్యం, ఫెర్టిలిటీపై అవగాహన పెరగడం చాలా అవసరం. ప్రజలు సానుకూలంగా స్పందించడం నాకు ఆనందంగా ఉంది" అని తెలిపారు.ఇదిలా ఉంటే, కొందరు గైనకాలజిస్టులు ఎగ్ ఫ్రీజింగ్ సాధారణ మహిళలకు ఆర్థికపరంగా సాధ్యం కాని ప్రక్రియ అని సూచించారు. ఐవీఎఫ్ చికిత్సలు, ఎగ్ ఫ్రీజింగ్ కోసం రూ. లక్షల్లో ఖర్చులు అవుతాయి. అంతేకాకుండా ఫ్రీజ్ చేసిన అండాలు గర్భం దాల్చే అవకాశాలు 100%గా ఉండవని వారు గుర్తు చేశారు.ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఉపాసన చేసిన "మహిళలకు అతిపెద్ద భద్రత తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడం" అనే వ్యాఖ్య విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు, వివాదానికీ దారితీసింది. పెళ్లి ఎప్పుడు చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలి అన్నది మహిళే నిర్ణయించుకోవాలని, ఆర్థికంగా బలోపేతం అయిన తరువాత ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని ఉపాసన తెలిపింది.తన అభిప్రాయాలను మర్యాదగా ప్రశ్నించిన ఫాలోవర్లకు ఉపాసన ధన్యవాదాలు తెలుపుతూ, మహిళలకు ఉద్యోగ స్థలాల్లో మరింత అవకాశాలు ఇవ్వాలని కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఉపాసన చేసిన వ్యాఖ్యలు, ఆమె వ్యక్తిగత ప్రయాణం, వాటిపై వచ్చిన ప్రతిస్పందనలు..సాగుతున్న ఈ చర్చకు మరింత వేడి తెచ్చాయి. మహిళల ఆరోగ్యం, కెరీర్, ఫెర్టిలిటీ సంబంధిత అంశాల్లో సమాజ అవగాహన పెరుగుతున్నదనే సంకేతాలుగా నిపుణులు దీన్ని చూస్తున్నారు.

# అందమే మురిసేలా..

## - ఆకట్టుకుంటున్న సాయి పల్లవి చెల్లితో ఆస్ట్రేలియా వెకేషన్..!





**వేద న్యూస్, డెస్క్:**

నేచురల్ స్టార్ సాయి పల్లవి ఎప్పుడూ పనిపట్టాలే అనుకునే వారిలో కాదు. పని..ప్రైవేట్ లైఫ్ బ్యాలెన్స్ చేసుకునే విషయంలో ఆమె చూపే జాగ్రత్త సినిమా ప్రముఖుల్లో అరుదుగా కనిపిస్తుంటుంది. షూటింగ్‌ల నుంచి బ్రేక్ లభించగానే కుటుంబంతో, ముఖ్యంగా తన చెల్లెలు పూజా కన్నన్‌తో గడిపే సమయాన్ని ఎంతో విలువగా భావిస్తుంది. తాజాగా అలాంటి అరుదైన ఫ్యామిలీ టైమ్ కోసం సాయి పల్లవి ఆస్ట్రేలియాకు పయనమైంది.పూజా కన్నన్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తోందన్న విషయం చాలా మందికి తెలిసిందే. చెల్లిని పలకరించాలన్న కోరికతో సాయి పల్లవి ఈసారి సూటిగా ఆస్ట్రేలియాకు చేరుకుంది. అక్కడ చెల్లెలితో కలిసి గడిపిన క్షణాలను, సందర్శించిన ప్రదేశాలను కెమెరాలో బంధించి, వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోవడంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది.ఫోటోలలో సాయి పల్లవి ఎప్పటిలాగే మేకప్ లేకుండా సహజమైన అందంతో మెరిసిపోగా, ఆ సింప్లిసిటీ, సహజత్వం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. స్టైలిష్ ఆ?ఫిట్స్ ఏమీ లేకుండా, సూటిగా సాధారణ దుస్తుల్లోనే కనిపించిన సాయి పల్లవి నగర వీధుల్లో, పార్కుల్లో, సముద్ర తీర ప్రాంతాల్లో చెల్లితో కలిసి సరదాగా గడుపుతున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి .ఆస్ట్రేలియా నీలాకాశం, స్వచ్ఛమైన వీధులు, అందమైన లోకేషన్‌ల మధ్య సాయి పల్లవి ఆనందంగా గడిపిన క్షణాలు అభిమానులకు ఎంతో నచ్చాయి. "అక్కా – చెల్లెళ్ల బంధం ఇంత అందంగా ఉంటుందా?", "సాయి ఎప్పుడూ నేచురల్‌గా ఉంటుందనే మాట మళ్లీ నిజమైంది" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ఇటీవల నాగ చైతన్యతో కలిసి నటించిన 'తండేల్' సినిమాతో ప్రేక్షకులను పలకరించిన సాయి పల్లవి, ప్రస్తుతం బాలీవుడ్‌లో భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న 'రామాయణ' చిత్రంలో సీత పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కూడా వేగంగా కొనసాగుతున్నది. షూటింగ్ బిజీ షెడ్యూల్‌లోనూ కుటుంబంతో గడపడానికి సమయం కేటాయించడం సాయి పల్లవి ప్రత్యేకతగా మారింది.సాయి పల్లవి, పూజా కన్నన్ కలిసి దిగిన ఈ ఆస్ట్రేలియా వెకేషన్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారి, అభిమానుల్లో మరోసారి సాయి పల్లవి ఫీవర్ పెంచుతున్నారు.

# రెండు వాట్సాప్ అకౌంట్లు!

**వేద న్యూస్, డెస్క్:**

ఐఫోన్ వినియోగదారులు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న ఫీచర్‌ను వాట్సాప్ చివరకు అందుబాటులోకి తీసుకురాబోతోంది. ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ ఐఓఎస్ యూజర్ల కోసం ఒకే డివైజ్‌లో రెండు వేరువేరు అకౌంట్లను ఉపయోగించే సౌకర్యం అందించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఈ ఫీచర్ ఐఓఎస్ బీటా వెర్షన్‌లో పరీక్షలు ఎదుర్కొంటోంది. టెస్టింగ్ విజయవంతమైతే త్వరలోనే అన్ని ఐఫోన్ యూజర్లకు రోలౌట్ చేసే అవకాశం ఉందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తే వ్యక్తిగత నంబర్, ప్రొఫెషనల్ నంబర్ వాడేవారికి పెద్ద ఊరట లభించనుంది. రెండు అకౌంట్లు ఒకే ఫోన్‌లో ఉన్నా, ప్రతి అకౌంట్‌కు ప్రత్యేకమైన చాట్ హిస్టరీ, బ్యాకప్‌లు, ప్రైవసీ సెట్టింగ్స్ ఉంటాయి. ముఖ్యంగా నోటిఫికేషన్ వచ్చినప్పుడు ఏ అకౌంట్ నుంచి సందేశం వచ్చిందో స్పష్టంగా చూపించడం వల్ల యూజర్‌కు మరింత స్పష్టత, నియంత్రణ లభిస్తుంది.అదేవిధంగా అకౌంట్లను మార్చేటప్పుడు ఫేస్ ఐడి, పాస్‌కోడ్ వంటి యాప్ లాక్ సెట్టింగ్స్ కూడా వేర్వేరుగా పనిచేస్తాయి. సెక్యూరిటీ పరంగా ఇది యూజర్లకు అదనపు రక్షణను అందిస్తుంది. ఇప్పటివరకు రెండు నంబర్లు వాడే వారు వాట్సాప్ బిజినెస్ వంటి వేరే యాప్‌ను ఉపయోగించాల్సి వచ్చేది. కొత్త ఫీచర్ ప్రారంభమైన తర్వాత ఈ అవసరం తగ్గిపోతుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు.ఫీచర్‌ను యాక్టివేట్ చేయడానికి రెండో నంబర్ అవసరం అవుతుంది. బీటా వెర్షన్ అయినందున ప్రస్తుతం ఇది పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉన్నా, త్వరలో ప్రజలకు మొత్తం విడుదల చేసే




అవకాశం ఉంది. ఐఓఎస్‌లో ఇలాంటి ఫీచర్ కోసం చాలాకాలంగా డిమాండ్ ఉన్నందున యూజర్లు ఈ అప్‌డేట్‌ను ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.వాట్సాప్ ప్రకారం, ఈ ఫీచర్ ద్వారా ఐఫోన్ యూజర్లకు మరింత సౌలభ్యం, ఫ్లెక్సిబిలిటీ, నియంత్రణ లభించనుంది. టెస్టింగ్ పూర్తైన వెంటనే విడుదల తేదీని ప్రకటించనున్నట్లు కంపెనీ తెలిపింది.

# రూ.500 కోట్లతో విప్రో భారీ యూనిట్




**వేద న్యూస్ డెస్క్:**

బెంగళూరు విప్రో నిర్మిస్తున్న భారీ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల తయారీ యూనిట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.500 కోట్లు వ్యయంతో సిద్ధమవుతున్న ఈ యూనిట్‌లో ఉత్పత్తి కార్యకలాపాలు ఇంకా తొమ్మిది నెలల్లో ప్రారంభమవుతాయని కంపెనీ ప్రధాన అధికారి నీరజ్ పండిట్ తెలిపారు.28వ బెంగళూరు టెక్ సమ్మిట్ సందర్భంగా మాట్లాడిన ఆయన, ప్లాంట్ నిర్మాణం ఆరు నెలల్లో పూర్తవుతుందని, అనంతరం మూడు నెలల్లో పూర్తి స్థాయి ఉత్పత్తి ప్రారంభమవుతుందని చెప్పారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీ విస్తరణకు ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయిగా భావిస్తున్నారు.ప్రస్తుతం దేశీయంగా సర్క్యూట్ బోర్డుల తయారీ చాలా తక్కువ. దాంతో సుమారు 85 శాతం అవసరాన్ని విదేశాల నుంచి దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. దేశీయ మార్కెట్ విలువ కేవలం కొన్ని వందల కోట్లలో ఉండగా, ప్రపంచ మార్కెట్ మాత్రం భారీ స్థాయికి చేరి ప్రాజెక్ట్‌గా మారింది.

# ఆలియా బిజీ..

## - అందుకే కపూర్ ఫ్యామిలీ డిన్నర్ కి రాలేదు



**వేద న్యూస్,డెస్క్:**

బాలీవుడ్‌లో ప్రముఖ కుటుంబాల్లో కపూర్ ఫ్యామిలీ ఒకటి. ఈ కుటుంబానికి సంబంధించిన డాక్యుమెంటరీ సిరీస్ 'డైనింగ్ విత్ త కపూర్స్' నవంబర్ 21 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. రాజ్ కపూర్ 100వ జయంతి సందర్భంగా రూపొందిన ఈ స్పెషల్ సిరీస్‌లో రణ్‌బీర్ కపూర్, కరీనా కపూర్ ఖాన్, కరిష్మా కపూర్ వంటి పలువురు స్టార్‌లు తమ కుటుంబ అనుబంధాలు, పెరుగుదలలోని జ్ఞాపకాలు, వారసత్వం గురించి పంచుకోనున్నారు.అయితే తాజాగా విడుదలైన ట్రైలర్‌లో ఆలియా భట్ కనిపించకపోవడంతో సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. కపూర్ కుటుంబానికి అల్లుడైన రణ్‌బీర్ భార్యగా ఆలియా కనిపించకపోవడంతో, ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయా? కపూర్ ఫ్యామిలీలో అంతర్గత వివాదాలేమైనా జరిగాయా? అనే ప్రశ్నలు అభిమానుల్లో మొదలయ్యాయిఈ రూమర్లపై కపూర్ కుటుంబ సభ్యుడు అర్మాన్ జైన్ స్పందించాడు. మీడియాతో మాట్లాడుతూ, ఆలియా భట్ ఆ సమయంలో మరో సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో ఈ డాక్యు సిరీస్‌కు హాజరుకాలేకపోయిందని తెలిపాడు. అంతే తప్ప కుటుంబంలో ఎలాంటి గొడవలు లేవని స్పష్టం చేశాడు.డాక్యుమెంటరీలో కపూర్ కుటుంబ ఆనందాలు, కష్టాలు, వారసత్వం, ప్రత్యేక జ్ఞాపకాలు అన్నీ చూపించబోతున్న నేపథ్యంలో, ఆలియా అపస్థితి చర్చకు దారితీసింది. అయితే అర్మాన్ ఇచ్చిన వివరణతో ఈ రూమర్లకు పూర్తి క్లారిటీ వచ్చిందని చెప్పాలి.కపూర్ వారసత్వాన్ని కొత్త తరానికి పరిచయం చేయబోతున్న ఈ సిరీస్‌పై బాలీవుడ్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.


# రెండోసారి తల్లి కాబోతున్న సోనమ్



**వేద న్యూస్, డెస్క్:**

బాలీవుడ్ స్టార్ హీరోయిన్, స్టైల్ ఐకాన్ సోనమ్ కపూర్ మళ్లీ తల్లి కాబోతున్నారని అధికారికంగా వెల్లడించింది. వ్యాపారవేత్త ఆనంద్ అహుజాతో వివాహం అనంతరం 2022లో తొలి సంతానానికి జన్మనిచ్చిన సోనమ్, ఇప్పుడు రెండో బిడ్డకు ఎదురుచూస్తోంది.గురువారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో పింక్ డ్రెస్ ధరించిన ఫోటోలు షేర్ చేస్తూ ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంది. ఫోటోలలో స్పష్టంగా కనిపించే బేబీ బంప్‌ను గర్వంగా చూపిస్తూ, చిరునవ్వులతో మెరిసిపోయిన సోనమ్ లుక్‌కు అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది.ఫ్యాషన్ నిపుణులు సోనమ్ ఈ మ్యాటర్నిటీ లుక్‌ను దివంగత ప్రిన్సెస్ డయానా ఐకానిక్ స్టైల్‌తో పోలుస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎప్పుడూ ఫ్యాషన్ విషయంలో ప్రత్యేక గుర్తింపు పొందే సోనమ్ ఈసారి కూడా తన ప్రత్యేక స్టైల్‌తో అందర్నీ ఆకట్టుకుంది.సోనమ్ – ఆనంద్ దంపతులకు 2022 ఆగస్టులో తొలి కుమారుడు జన్మించగా, అతనికి వాయు అనే పేరు పెట్టారు. ఇప్పుడు రెండో బిడ్డ రానుండటంతో కపూర్ కుటుంబంలో ఆనందం మరింత పెరిగింది.

# ప్రభాస్ 'స్పిరిట్' లుక్!



**వేద న్యూస్, డెస్క్:**

సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న స్పిరిట్ సినిమా మీద ఆశలు అంచనాలు ఎంత ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అర్జున్ రెడ్డి, యానిమల్ వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సందీప్ వంగా, ప్రభాస్‌తో చేస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామా ప్రారంభం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఒక ఆసక్తికర వార్త ఫిలింనగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతూ నెట్టింట హైప్ పెంచుతోంది.స్పిరిట్ కోసం ప్రభాస్ టెస్ట్ షూట్ పూర్తి చేసినట్టు సమాచారం. ముఖ్యంగా ఈ చిత్రంలో తొలిసారి పోలీస్ గెటప్‌లో కనిపించబోతున్న ప్రభాస్ లుక్‌ను చూసిన టీమ్ సభ్యులు పూర్తిగా ఆశ్చర్యపోయారని టాక్. టెస్ట్ సీన్ కోసం ప్రత్యేకంగా సిద్ధమైన ప్రభాస్, తనలో జరిగిన భారీ మార్పు, శరీరాకృతి, స్క్రీన్ ప్రెజెన్స్ చూసి యూనిట్ మొత్తం షాక్ అయ్యారట. యాక్షన్ సీక్వెన్స్‌లో కూడా ప్రభాస్ ఇచ్చిన అవుట్‌పుట్ అద్భుతంగా ఉందని, సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో స్పష్టంగా అర్థమవుతోందని లోతైన సమాచారం బయటకు వచ్చింది.ప్రభాస్ టెస్ట్ షూట్ నుంచి వచ్చిన రూమర్లతో పాటు, ఆయన్ను బాలీవుడ్ నుంచి కూడా ఓ ప్రముఖ నటుడిని తీసుకునే అవకాశముందని చెప్పుకుంటున్నారు. ఈ విషయంపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది.భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రాణే సంగీతం అందిస్తున్నారు. ఈ నెల చివరలో స్పిరిట్ షూటింగ్ మొదలవుతుందని స్వయంగా సందీప్ వంగా ప్రకటించిన నేపథ్యంలో, టెస్ట్ షూట్ వార్త తో సినిమా చుట్టూ హైప్ మరింత ఎక్కువైంది.